

## నిత్యశ్రీ మెదక్ జిల్లాకే గర్వకారణం

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్, ఆగస్టు 09 (ప్రజా స్వరం) :** అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్ 2024 బంగారు పతకాన్ని సాధించిన నిత్యశ్రీని శుక్రవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అభినందించారు. మార్టియల్స్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్‌షిప్ హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 30 దేశాల నుంచి 3,000 మంది బ్లాక్ బెల్ట్ సాధించిన వారు పాల్గొనగా మెదక్ జిల్లా నుంచి నామ నిత్యశ్రీ పాల్గొని ఛాంపియన్‌షిప్‌తో పాటు బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిత్యశ్రీ గెలుపొందడం మెదక్ జిల్లాకే గర్వకారణమన్నారు. నిత్యశ్రీ మాట్లాడుతూ నగేష్ మల్లూరి, దినకర్ మాస్టర్ల సారథ్యంలో కోచింగ్ తీసుకొని, నిత్యం వారి సూచనలు సలహాలు పాటిస్తూ విజయం సాధించన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో కారణశీల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం




**రామయంపేట, ఆగస్టు 09 (ప్రజా సర్వం) :** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మెదక్ రోడ్డులోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూలుకు వెళ్తుండగా జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. మున్సిపాలిటీ కమిషనర్, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే జీవకోటికి మనుగడ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్, ఆగస్టు 09 (ప్రజా స్వరం) :** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటి మనుగాడకు చెట్టే ఆధారమన్నారు. చెట్టు లేకపోతే ఏ జీవి బతకడానికి అవకాశం లేదన్నారు. అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, అందులో 80 శాతం లక్షల మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. స్వచ్ఛదనంపచ్చదనం ముగింపులో భాగంగా ఈరోజు రెండు లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాల్లో, చెరువులు, నదుల్లో, అటవీ భూముల్లో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ పచ్చదనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్లు, తాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### అటవీశాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్



**రామాయంపేట, ఆగస్టు 09(ప్రజా సర్వం) :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రామాయంపేట అటవీశాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్ తెలిపారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక వివేకానంద విద్యాలయం విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించి రాబోవు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ రామ్‌కుమార్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత అగర్వాల్, ఖాజాపూర్ సెక్షన్ ఆఫీసర్ కృష్ణ, బీట్ ఆఫీసర్లు లక్ష్మణ్, మధుబాల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**మెదక్, ఆగస్టు 09 (ప్రజా స్వరం) :** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రం పలు చోట్లలో నాగదేవత పుట్ట వద్ద భక్తుల సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా మెదక్ పట్టణం మల్లం చెరువు కట్ట వద్ద పుట్టలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రావణమాసం అంటేనే మహిళలు పసుపు, కుంకుమలతో అమ్మవారిని పూజించే వరలక్ష్మి వ్రతం ఆచరించే మాసం అని శ్రావణమాసం మొదటి శుక్రవారం నాగుల పంచ రావడం అదృష్టమన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చి నాగదేవతకు పూజ చేసి, పుట్టలో పాలు పోయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపా కటాక్షాల వల్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలనీ కోరుకున్నట్లు తెలిపారు. మహిళలకు నాగుల పంచమి, వరలక్ష్మి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లం చెరువు కట్ట వద్ద గల పుట్టలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తల్లి మైనంపల్లి వాణి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నాగదేవత ఆశీర్వాదం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పై ఉండాలని తద్వారా నియోజకవర్గ అభివృద్ధి దిశగా సాగాలన్నారు.





## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**మెదక్, ఆగస్టు 09 (ప్రజా స్వరం) :** ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీల్లో మెదక్ జిల్లా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ అన్నారు. శుక్రవారం విద్యాశాఖ కమిషనర్ నర్సింహారెడ్డికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావుతో కలిసి మెదక్ జిల్లా ఉపాధ్యాయుల బదిలీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంకరి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు దుర్గయ్య, టేక్మాల్ మండల అధ్యక్షులు అమీరుద్దీన్, రమేష్ , షాదుల్లా, వినోద్, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 78 స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### ప్రభుత్వ పథకాలతో శకటాలు ఏర్పాటు చేయాలి

### ప్రత్యేకాధికారులంతా జెండా ఆవిష్కరించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్




**మెదక్, ఆగస్టు 09 (ప్రజా స్వరం) :** ఆగస్టు 15 రోజున స్వాతంత్ర దినోత్సవన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించి, దేశానికి సేవ చేసిన ప్రముఖులను స్మరించుకోవాలన్నారు. ఆగస్టు 15 రోజున ఉదయం 9 గంటలకు జిల్లాకు వచ్చే అతిథులు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరుగే స్వాతంత్ర వేడుకల్లో 78వ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారన్నారు. అధికారులు సమన్వయంతో బారికేడింగ్, పార్కింగ్ వేదిక ఏర్పాటు చేయాలన్నారు. సభ వేదికను పలు రంగుల పూలతో అలంకరించాలన్నారు. విద్యుత్‌లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. మెదక్ పట్టణం శుభ్రంగా ఉండేలా చూడాలని, సున్నపు లైన్ వేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికలు ముద్రించి అతిథులకు, స్వాతంత్ర సమర యోధులకు ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. స్వయం సహాయక బృందాలను, యువతను సమీకరించాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయం వేడుకను విజయవంతంగా నిర్వహించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీవో రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

